


ఆదివాసీ మహిళ కావడంతో రామాలయ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ముర్మును అనుమతించలేదు : రాహుల్ గాంధీ

PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd




టెంపుల్ టూరిజానికి ప్రాధాన్యత

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 51 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 05 రూ - 03/- మంగళవారం 20 ఫిబ్రవరి 2024

# మూసీ అభివృద్ధిపై సీఎం రేవంత్ సమీక్ష



**హైదరాబాద్, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):**మూసీ నది పరీవాహక ప్రాంతం అభివృద్ధిపై నానక్‌రామ్‌గూడ హెచ్ఎండీఏ కార్యాలయంలో అధికారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. మూసీ రివర్ బౌండరీస్ లొకేషన్ స్కెచ్‌తో పాటు పలు వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. మూసీ అభివృద్ధిపై వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు కసరత్తు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఇందుకు ముందుగా మూసీ క్లీనింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నగరంలోని చారిత్రక కట్టడాలను కలుపుతూ ఉండేలా మూసీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్న చెప్పారు. అధికారులకు పని విభజన చేసి మూసీ నదీ పరివాహక అభివృద్ధికి చర్యలు వేగవంతం చేయాలని సూచించారు.

## పెసా నిబంధనల సవరణపై వివరణ ఇవ్వండి

### - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్)::** గిరిజన ప్రాంతాల్లో పంచాయతీ చట్టం (పెసా) నిబంధనలకు సవరణ తేవడంపై వివరణ ఇవ్వాలని కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హైకోర్టు ఆదేశించింది. సమగ్ర వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని నోటీసులు జారీ చేసింది. 2019లో 'పెసా' నిబంధనలకు సవరిస్తూ జారీచేసిన జీవో 54కు వ్యతిరేకంగా లంబాడీ హకుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా దేవనాయక్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే అనిల్‌కుమార్ ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది.ఇది రాజ్యాంగ విరుద్ధమని, దీనివల్ల గిరిజనుల సంప్రదాయాలు, హకులను పరిరక్షించేందుకు తీసుకొచ్చిన చట్టం నీరుగారిపోతుందని పటిషనర్ తరపు న్యాయవాది ఆందోళన వ్యక్తం చేయడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

# నేటి నుంచి బిజెపి విజయ సంకల్ప యాత్ర




■ చార్మినార్ భాగ్యలక్ష్మిదేవాలయం వద్ద వాహనాలకు ప్రత్యేక పూజ ■ కేంద్రంలో మూడోసారి బిజెపి అధికారం చేపడుతుంది: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి19(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో నేటి నుంచి విజయ సంకల్ప యాత్ర చేపడుతున్నట్లు ఈ యాత్ర అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటిస్తామని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. సోమవారం చార్మినార్ భాగ్యలక్ష్మిదేవాలయం వద్ద యాత్ర వాహనాలకు పూజ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విజయ సంకల్ప యాత్ర ఫిబ్రవరి 20వ తేదీన ప్రారంభమై మార్చి 2వ తేదీన ముగుస్తుందని, ప్రధాని మోడీ నాయకత్వంలో బిజెపి కేంద్రంలో మూడవసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.రాబోయే కేంద్ర ప్రభుత్వంలో తెలంగాణ ప్రజల భాగస్వామ్యం కావాలని, గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో తమ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో 4 స్థానాల్లో విజయం సాధించిందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో 17 సీట్లు గెలవడమే లక్ష్యంగా విజయ సంకల్ప యాత్ర చేపడున్నట్లు అన్ని మండలాలు, నియోజకవర్గాల కేంద్రాలలో అన్ని సామాజికవర్గాల ప్రజలతో మమేకమవుతూ, రోడ్ షోలు నిర్వహించుకుంటూ యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. మార్చి 2వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు పర్యటించే విధంగా కార్యాచరణ రూపొందించుకున్నామని పార్టీ జెండా నేతృత్వంలోనే యాత్ర జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర పార్టీ ముఖ్య నాయకులందరూ యాత్రకు హాజరైతారని, రాష్ట్రంలోని యువత, విద్యార్థులు, రైతులు, బడుగుబలహీన వర్గాల ప్రజలందరూ నరేంద్రమోడీ మరొకసారి ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నారు. అందుకోసమే భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆశీస్సుల కోసం వచ్చామని, హైదరాబాద్ పార్లమెంటు కూడా కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పని చేస్తున్నామని,త్రిపుల్ తలాక్ రద్దు తర్వాత ముస్లిం మహిళలు మోడీ నాయకత్వం కోరుకుంటున్నారని తెలిపారు. 17కు 17 సీట్లు గెలవడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించుకుంటామని,నరేంద్రమోదీ నాయకత్వంలో సమిష్టిగా పని చేసి మెజార్టీ సీట్లు సాధిస్తామన్నారు. మా జెండా కమలం పువ్వు జెండా,మా నాయకుడు నరేంద్ర మోడీ కమలం పువ్వు జెండా పట్టుకుని నరేంద్రమోదీ నాయకత్వంలో విస్తృతంగా ప్రచారం చేస్తామని వెల్లడించారు. బిజెపిని ఆదరించి మోడీ నాయకత్వానికి ఆశీస్సులు అందజేయాలని తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లోని యువకులు, బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ వచ్చి యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటి ఆడబిడ్డలకు తీవ్ర అన్యాయం

2లో

- రోస్టర్ పాయింట్లు రద్దు చేయడంతో ఆడబిడ్డలకు తీవ్ర నష్టం
- రోస్టర్ పాయింట్లు లేని హారిజాంటల్ రిజర్వేషన్లు దారుణం
- ఆడబిడ్డల ఉద్యోగాలకు తెలంగాణలో భద్రత లేకుండాపోయింది
- తక్షణమే జీవో 3ను వెనక్కి తీసుకోవాలి - జీవోను ఉపసంహరించుకునేలా సిఎం రేవంత్ రెడ్డిని సోనియా గాంధీ ఆదేశించాలి - బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు
- సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ఎమ్మెల్సీ కవిత లేఖ



## పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ రాంచందర్‌ను ప్రభుత్వం బలి పశువును చేసింది



**హైదరాబాద్, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ , నిజాయితీకి మారు పేరైన డా. సబావత్ రాంచందర్‌పై అకారణంగా ప్రభుత్వం బదిలీ వేటు వేసి బలిపశువును చేసిందని బిఎస్పీ అధ్యక్షుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ట్విట్టర్ వేదిక స్పందిస్తూ కేవలం మూడు నెలల సర్వీసు మాత్రమే మిగిలి ఉన్న అధికారిని అందలమెక్కించారనడం సరికాదన్నారు. డా. రాంచందర్ తెలంగాణ తండాలలో జన్మించిన ఒక గిరిజన బిడ్డ కావడమే నేరమా, ఆయన గురించి ఏ ఎమ్మెల్యే, ఏ ఉన్నతాధికారి కూడా నోరు మెదపరని.. అతి నమ్మకంతో చేశారని మండిపడ్డారు.గొర్రె పిల్లల భకోణంలో కీలక పాత్ర వహించిన మంత్రులను, వాళ్ల ఓఎస్డీలను, ఆనాటి డైరెక్టర్లను ముట్టుకునే దమ్ము మీ కుందా అని నిలదీశారు. రిటైరైనా ఆధిపత్య వర్గాలకు చెందిన అధికారిని ఓఎస్డీగా అదే శాఖకు నియమించి మరీ యధేచ్ఛగా కుంభకోణం సాగించారు. ఆ అధికారిని సలహాదారుగా ఇంకా కొనసాగిస్తున్నారు. దాన్ని గురించి ఎవరూ మాట్లాడరని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ గిరిజన వ్యతిరేక కాంగ్రెస్ చేస్తున్న దారుణాలను మన తండాల్లో, గూడేల్లో, పల్లె ప్రజలకు వివరించాలని కోరారు.

## మేడారం భక్తులకు టీఎస్ఆర్టీసీ బిగ్‌షాక్.. బస్సుల్లో కోళ్లు, గొర్రెలకు ప్రవేశం లేదు



**హైదరాబాద్, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడారం మహాజాతర వెళ్లే భక్తులకు టీఎస్ఆర్టీసీ షాక్ ఇచ్చింది. మేడారం బస్సుల్లో కోళ్లు, గొర్రెలు, మేకలకు ఎంట్రీ లేదని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో మూగజీవాలను తీసుకురాకుండా భక్తులు సహకరించాలని సజ్జనార్ కోరారు. మేడారం జాతర నేపథ్యంలో సజ్జనార్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భక్తులు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని కోరారు. మేడారం జాతర నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 6వేలకు పైగా బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు. మునుపెన్నడూ లేని విధంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని మేడారంలో 15 కిలోమీటర్ల మేర 48 క్యూ లైన్లు ఏర్పాట చేసినట్లు చెప్పారు. మేడారం జాతరలో 15వేల మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికుల పట్ల సేవాభావంతో వ్యవహరించాలని ఎండీ సజ్జనార్ సూచించారు. మేడారం జాతరకు వచ్చే భక్తులు కోళ్లు,గొర్రెలు, మేకలను అమ్మవార్లకు మొక్కులుగా సమర్పిస్తున్న విషయం విదితమే.

# రైతు నేస్తం ఛత్రపతి శివాజీ... రైతు శత్రువు ప్రధాని మోడీ




**హైదరాబాద్, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** రైతు నేస్తంగా ఉంటూ ఛత్రపతి శివాజీ మహారాజ్ పాలన కొనసాగించారని, నేడు ప్రధాని మోడీ రైతు శత్రువుగా మరి దుర్మార్గపు పాలనా కొనసాగిస్తున్నాడని సిపిఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ ఆరోపించారు. చత్రపతి శివాజీ మహారాజ్ 394 వ జయంతి వేడుకల సందర్భంగా హైదరాబాద్, హిమాయత్ నగర్, మగ్దుంభవన్‌లో సోమవారం సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో చారిత్రక ఛత్రపతి ఛాయాచిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ముందుగా డా. కె. నారాయణ, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్, ఏం. బాల నరసింహ, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, సహాయ కార్యదర్శి బి. స్టాలిన్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి. వెంకటేశం, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి తదితరులు చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రారంభించి డా. కె. నారాయణ మాట్లాడుతూ నాలుగు వందల సంవత్సరాల క్రితం రైతుల సంక్షేమం వారి ప్రయోజనాల కోసం చత్రపతి శివాజీ అనేక సంస్కరణలు తన పరిపాలనలో తీసుకురావడం జరిగిందని, తన రాజ్యంలోని రైతులను నేరుగా పిలిపించి వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని భూస్వామ భయంకర వ్యవస్థ కొనసాగిస్తున్న పద్ధతులను తొలగించి నూతన రెవెన్యూ

వివరాలు 2లో

# రైతు నేస్తం ఛత్రపతి శివాజీ... రైతు శత్రువు ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)


వ్యవస్థను నెలకొల్పడం జరిగిందని, రైతులు పండించిన పంట దిగుబడి ఆధారంగా ఆ పంట యొక్క విస్తీర్ణాన్ని కొలిచి తద్వారా మాత్రమే పన్నులు వసూలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని గుర్తు చేసారు. నేడు అధికారంలో కొనసాగుతున్న మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక చట్టాల పైన గతంలో మూడు చట్టాలను రద్దు చేసే వరకు రైతులు దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు చేసి ఒక చరిత్రను సృష్టించడం జరిగిందన్నారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తానని పార్లమెంటులో ప్రగల్భాలు పలికిన మోడీ అనంతరం హామీలు నెరవేర్చకుండా రైతులను మోసం చేసాడని మండిపడ్డారు. రైతులు తిరిగి రైతులు తమ హక్కులను సాధించుకోవడానికి చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చారని, రాజధానికి బయలుదేరిన రైతులను అడ్డుకోవడానికి అనేక ఆంక్షలు విధిస్తూ ఎక్కడికక్కడ హైవే లను మేకులతో, పోలీసు సైన్యం పహారాల మధ్య ఢిల్లీ బార్డర్లను ప్రభుత్వం దిగ్బంధించడం సిగ్గుచేటన్నారు. అయినా రైతులు వాటన్నిటిని ప్రతిఘటిస్తూ ముందుకు వస్తున్న రైతులపై రబ్బరు బుల్లెట్లు, టియర్ గ్యాసు, బాష్పవాయు గోళాలు ప్రయోగించడమే కాకుండా డ్రోన్ల సహాయంతో పిల్లెట్లను వదులుతూ లాఠీ చార్జీలు చేస్తూ రైతులను గాయపరుచడం దుర్మాగమన్నారు.కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే పనిచేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ఛత్రపతి శివాజీ భూస్వాములపై చేసిన తిరుగుబాటును స్ఫూర్తిగా తీసుకొని తమ హక్కులను సాధించుకోవడానికి రైతాంగం సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ప్రజలకు అన్నం పెడుతున్న రైతాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల పైన ప్రజాస్వామిక వాదుల పైన ఉన్నదని డా. కె. నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు నిర్లేకంటి శ్రీకాంత్, కంపల్లి శ్రీనివాస్, ఒమర్ ఖాన్, నగర నేతలు సిహెచ్. జంగయ్య, షంషుద్దీన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ఇంటి ఆడబిడ్డలకు తీవ్ర అన్యాయం



**హైదరాబాద్, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ రాజ్యం పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంటి ఆడబిడ్డలకు తీరని అన్యాయం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఉద్యోగావకాశాల్లో మహిళల హక్కలను హరించేలా రోస్టర్ పాయింట్లు లేని హారిజాంటల్ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని మండిపడ్డారు. తెలంగాణలో ఆడబిడ్డలకే కాకుండా వికలాంగుల ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నియామకాల్లో ఆడబిడ్డలకు అన్యాయం జరిగే జీవో 3ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.జీవో 3ను వెనక్కి తీసుకునేలా సీఎం రేవంత్ రెడ్డిని ఆదేశించాలంటూ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. ఈ సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు మహిళలకు రోస్టర్ పాయింట్లతో కూడిన హారిజాంటల్ రిజర్వేషన్లు అమలవుతున్నాయని, మహిళలకు హారిజాంటల్ రిజర్వేషన్ ఇస్తూనే వర్టికల్ రిజర్వేషన్లతో సమానంగా అమలు చేయాలంటే రోస్టర్ పాయింట్లను పెట్టాలనే ప్రతిపాదన 1996లో తెరమీదికి వచ్చిందని పేర్కొన్నారు. దాంతో జవో 41, 56లను ప్రభుత్వం జారీ చేసిందని గుర్తు చేశారు. 100 ఉద్యోగాల ఉంటే 33 ఉద్యోగాలు కచ్చితంగా మహిళలకు వస్తాయని, అదనంగా మరన్ని ఉద్యోగాలు కూడా వచ్చే ఆస్కారం ఉండేదని వివరించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం హారిజాంటర్ రిజర్వేషన్లు అమలు చేస్తూనే రోస్టర్ పాయింట్లు ఎత్తివేయడానికి జీవో 3ని తీసుకొచ్చిందని తెలిపారు. రోస్టర్ పాయింట్లు రద్దు చేయడం వల్ల 100 ఉద్యోగాల్లో మహిళలకు 33 ఉద్యోగాలు ఇవ్వాలన్న నిబంధనకు భంగం కలుగుతుందని, 33 కంటే తక్కువ ఉద్యోగాలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకే తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం 16 ఉద్యోగాలు ఉంటేనే ఒక ఎస్సీ మహిళకు ఉద్యోగం వచ్చే అవకాశం ఉంటుందని ఉదాహరించారు. మహిళలకు రావాల్సిన ఉద్యోగాలు పురుషులకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఇది రిజర్వేషన్ల స్ఫూర్తికి భంగం కలిగిస్తుందని, రిజర్వేషన్ల స్ఫూర్తిని తెలంగాణ ప్రభుత్వం తుంగలో తొక్కే నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు.టీఎస్పీఎస్సీ వెబ్ సైట్ లో దాదాపు 2 లక్షల 60 వేల మంది అభ్యర్థులు నమోదు చేసుకుంటే అందులో లక్ష మంది ఆడబిడ్డలు ఉన్నారని తెలిపారు. ఉదాహరణకు ఒకటి నుంచి 10 వరకు రోస్టర్ పాయింట్లు ఉంటే ఓసీలకు 3, ఎస్సీలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులకు ఒకటి చొప్పున పోస్టులు ఉన్నాయనుకుంటే బీసీ–సీ, ఎస్సీ మహిళకు ఉద్యోగం రావాలంటే శాఖలో కనీసం 16 నుంచి 20 ఉద్యోగాలు ఉంటే తప్పా వాళ్లకు న్యాయం జరగదని స్పష్టం చేశారు. కానీ ఓసీ ఆడబిడ్డకు మాత్రం కచ్చితంగా ఒక ఉద్యోగం వస్తుందని తెలిపారు.2022లో కేసీఆర్ ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్లలో ఆర్టీఏ ఉద్యోగాల భర్తీ చేపడితే గ్రూప్ 1 మల్టీజోన్ 1, గ్రూప్ 2 మల్టీజోన్ కింద 41 ఉద్యోగాలు ఉంటే మల్టీ జోన్ 1 కింద 19 ఉద్యోగాలు ఉన్నాయని, ఇప్పటికే ఉన్న రిజర్వేషన్ల పద్ధతిలో ఉద్యోగాల భర్తీ చేస్తే మహిళలకు 6 ఉద్యోగాలు వస్తాయని, కానీ మారిన పరిస్థితుల్లో మూడు ఉద్యోగాలు మాత్రమే మహిళలకు వస్తాయని వివరించారు. మల్టీజోన్ 2లో 23 ఉద్యోగాలు ఉన్నాయని, రోస్టర్ పాయింట్లు తీసివేయడం వల్ల కేవలం 14 శాతం మాత్రమే రిజర్వేషన్లు వస్తున్నాయని చెప్పారు. ప్రతీ శాఖపై ఈ ప్రభావం పడుతుందని అన్నారు. ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలను నిర్దేశించకపోతే ఆ సందర్భంలో అధికారులకు ఏది అనిపిస్తే అది చేస్తారని, తద్వారా మహిళల ఉద్యోగావకాశాలకు భద్రత ఉండబోదని స్పష్టం చేశారు. రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ హైకోర్టు సమర్థించిందని రాష్ట్ర ప్రభుత్వం సాకుగా చూపిస్తోందని, కానీ కేసీఆర్ ప్రభుత్వం దాన్ని అంగీకరించబోమని తెలంగాణ ప్రభుత్వం హైకోర్టుకు తెలియజేసిందని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆఘమేఘాల ఈ నెల 6న మీద హైకోర్టులో పిటిషన్ ను ఉపసంహరించుకుందని తెలిపారు.జీవో 3 ఈ ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్లకు వర్తిస్తుందా లేదా గతంలో కేసీఆర్ ప్రభుత్వం వేసిన ఉద్యోగ నోటిఫికేషన్లకు వర్తిస్తుందా అన్నదానిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2 లక్షల ఉద్యోగాలు ప్రభుత్వం కల్పిస్తామంటుంటే 33 శాతం రిజర్వేషన్ల ప్రకారం మహిళలకు దాదాపు 66 వేల ఉద్యోగాలు రావాలని, కొత్త పద్ధతి ప్రకారం మహిళలకు 66 వేల ఉద్యోగాలు వస్తాయా రావా అన్న విషయంపై కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని సూచించారు. రిజర్వేషన్లలో మార్పులు చేసే ముందు మేధావులతో సంప్రదింపులు చేశారా లేదా ? పబ్లిక్ సర్వీస్ కమిషన్ తొలి చైర్మన్ ఘంటా చక్రపాణి, మహిళా అభ్యర్థులు, మహిళా హక్కుల కోసం పోరాటం చేసే వాళ్లలో మాట్లాడారా ? అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.సిఎం రేవంత్ రెడ్డి రాజకీయాలపై పెట్టే దృష్టి రోస్టర్ పాయింట్లపై పెట్టి ఉంటే ఈ రోజు ఆడబిడ్డలకు అన్యాయం జరిగేది కాదని అన్నారు. ఆడబిడ్డలకు అన్యాయం జరిగే జీవో3ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. జీవో 3ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయిలో ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏమిటో సోనియా గాంధీ చెప్పాలన్నారు. జీవోను వెనక్కి తీసుకోవాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డికి ఆదేశాలు జారీ చేయాలని సోనియా గాంధీకి విజ్ఞప్తి చేశారు.భయాందోళనలు సృష్టిస్తూ బిడ్డల చావుల మీద రాజకీయం చేసి ఓట్లు తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ ఈ రోజు ఆడబిడ్డలకు అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. రాజస్థాన్ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును బిహార్, కర్నాటక వంటి రాష్ట్రాలు పాటించబోమని ప్రకటించాయని, మరి తెలంగాణ ప్రభుత్వానికి అంత ఆతృత ఎందుకని ప్రశ్నించారు. కొత్త జీవో తీసుకొచ్చి తెలంగాణలో ఆడబిడ్డల నోట్లో కాంగ్రెస్ ప్రభుత్వం మట్టి కొడుతోందని మండిపడ్డారు. ఆడబిడ్డలకు వచ్చే ఉద్యోగాలకు గ్యారెంటీ లేదంటే వారి తల్లిదండ్రులు చదువులు మానిపించే ప్రమాదం ఉందని అన్నారు. అందరూ ఆడబిడ్డల కోసం పోరాటం చేస్తున్న ఈ తరుణంలో ఉన్న హక్కలను హరించడాన్ని ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఆదివాసీ మహిళ కావడంతో రామాలయ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ముర్మును అనుమతించలేదు : రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆదివాసీ మహిళ, రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మోదీ సర్కార్ అనుమతించలేదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. యూపీలోని అమేథిలో భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ పర్యటించారు. ద్రౌపది ముర్ము ఆదివాసీ మహిళ అయినందునే ఆమెను ఈ కార్యక్రమానికి ఆహ్వానించలేదని అన్నారు. రామాలయ ప్రారంభ వేడుకను ఆర్భాటంగా నిర్వహించినా..అక్కడ మీకు ఎవరైనా దళితులు కనిపించారా అని రాహుల్ ప్రజలను ప్రశ్నించారు.మన రాష్ట్రపతి ఆదివాసీ కావడంతో ఆమెను ఈ కార్యక్రమానికి హాజరు కానీయకుండా దూరం పెట్టారని అన్నారు. ఆ కార్యక్రమంలో మీరు ఎవరైనా రైతు, కార్మికులను చూశారా అని అడిగారు. అసలు ఆ కార్యక్రమంలో ఎక్కడా ఓబీసీ ప్రజలు కనిపించలేదని అన్నారు. వ్యాపార వేత్తలంతా అక్కడే ఉన్నారు. అమితాబ్ బచ్చన్, ఐశ్వర్యా రాయ్, నరేంద్ర మోదీ అక్కడే ఉన్నారని గుర్తుచేశారు.భారత్ అణగారిన వర్గాల వారిదే..మీది కాదు..మీరు పైకి మాత్రం భారత్ మాతా కీ జై అంటూ హెలికాప్టర్లలో తిరుగుతూ సొమ్ము చేసుకుంటారని కాషాయ పాలకులను ఉద్దేశించి రాహుల్ ఆరోపణలు గుప్పించారు. తాము అధికారంలోకి రాగానే కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని పునరుద్ఘాటించారు.రైతులను దేశ రాజధానికి రాకుండా అడ్డుకుంటున్నారు. వారేం గొంతెమ్మ కోరికలు కోరడం లేదు. కేవలం మద్దతు ధరకు భరోసా ఇవ్వాలని కోరుతున్నారు. అదేమీ పెద్ద విషయం కాదని రాహుల్ పేర్కొన్నారు. ఇక తాము అదికారం చేపడితే కుల గణన నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కుల గణన చేపట్టి దేశవ్యాప్తంగా ఓబీసీ, దళితులు, గిరిజనుల జనాభా శాతాన్ని నిర్ధారిస్తామని స్పష్టం చేశారు.

# టెంపుల్ టూరిజానికి ప్రాధాన్యత

**- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**- జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి**

**అలంపూర్/హైదరాబాద్, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** ఐదో శక్తి పీఠంగా విరాజిల్లుతున్న అలంపూర్ జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని ఆధ్యాత్మిక విలువలు పెంపొందిస్తూ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జోగులాంబ అమ్మవారిని మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి జూపల్లికి అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం అందించారు. మంత్రికి ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ జోగులాంబ ఆలయంతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాచీన ఆలయాల పునరుద్ధరణ, మౌలిక సదుపాయాల కల్పన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, టెంపుల్ టూరిజానికి ప్రాధన్యతనిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీంలో భాగంగా చేపట్టిన పనులు ఇంకా కొన్ని పెండింగ్‌లో ఉన్నాయని, త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. భక్తుల సౌకర్యాల నిమిత్తం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సకల సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఎంఎల్‌ఏలు మేఘారెడ్డి, వంశీకృష్ణ, రాజేశ్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లు రవి, మాజీ ఎంఎల్‌ఏ సంపత్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## సమాజాన్ని ప్రభావితం చేసేది రచయితలే...

**హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):**సమాజాన్ని ప్రభావితం చేసే విధంగా కవులు, రచయితలు, కళాకారులు తమ యొక్క చారిత్రకమైన పాత్రను పోషించాలని బిసి మంత్రిత్వ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఈ తరం సెల్ ఫోన్ లో, యూట్యూబ్ లలో మునిగితేలుతున్నారని, దాని నుంచి బయట పడాలంటే పుస్తక పఠనమే అందుకు సరియైన మార్గమని పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ బుక్ ఫెయిర్ ముగింపు సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి పొన్నం మాట్లాడుతూ ఈ బుక్ ఫెయిర్ భిన్న భావాలకు కూడలి అని, భిన్న సంఘర్షణల కలయికని తెలిపారు.సమాజంలోని విభిన్న అంతరాలు, అసమానతలు పోవాలంటే పుస్తకాలు ఒక మార్గదర్శకంగా ఉపయోగపడతాయన్నారు. హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఈ పుస్తక ప్రతిష్ఠకు కావలసిన అన్ని రకాల ఏర్పాట్లను చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కె. శివారెడ్డి, ప్రొఫెసర్ రమా మేల్కొటే, ఓయూ విసి డి. రవీందర్, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, బుక్ ఫెయిర్ సెక్రటరీ ఆర్. వాసు, ఉపాధ్యక్షులు పి. నారాయణ రెడ్డి, కోయా చంద్రమోహన్, కోశాధికారి పి రాజేశ్వరరావు, శృతికాంత్ భారతి, శోభన్ బాబు, జనార్ధన్ గుప్తా, సూరిబాబు, బాల్ రెడ్డి, కవి యాకూబ్‌లు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు వివాహ ఆహ్వానం



**హైదరాబాద్, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** తమ కుమారుడు శివ్ అభిషేక్ , కావ్య దంపతుల వివాహ మహోత్సవానికి రమ్మంటూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డి పద్మావతి దంపతులు ఆహ్వానించారు. ఈ మేరకు చంద్రబాబును వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభలేఖను అందజేసి ఆహ్వానించారు.

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లురుని పరామర్శించిన మంత్రి పొన్నం



**హైదరాబాద్, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):**ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్ నుండి ధర్మపురి నియోజకవర్గం వెళ్తుండగా ఎండపల్లి మండలం అంబర్ పేట దగ్గర రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే అడ్లురీ లక్ష్మణ్ కుమార్ ఆరోగ్యం పై వైద్యులను అడిగి తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే అడ్లూరికి ప్రమాదం లేదని..కోలుకుంటున్నారని మంత్రికి తెలిపిన వైద్యులు.అనంతరం ఎమ్మెల్యే అడ్లురి లక్ష్మణ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్.

# గొప్ప పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ

**- అఖండ భారతానికై పోరాడిన వీరుడు**



**హనుమకొండ జిల్లా స్టాపర్, ఫిబ్రవరి19(పిసిడబ్ల్యూ న్యూస్):** గొప్ప పరిపాలన దక్షుడు, కోట్లాది భారతీయుల ఆరాధ్యుడు, నేటి యువతకు ఆదర్శనీయుడని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శివాజీ జయంతి వేడుకలలో బిఆర్ఎస్ నేత వినయ్ భాస్కర్, పార్టీ నాయకులు పాల్గొని చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముందు దేశం ఆ తర్వాతే గురువు, తల్లిదండ్రులు ఏదైనా అని, అఖండ భారతావని కోసం పోరాటం చేసిన యోధుడు చత్రపతి శివాజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్, సీనియర్ నాయకులు జానకి రాములు, సదానందం, పరుశురాములు, నాయిమోద్దీన్, మోటే చిరంజీవి, డా. కృష్ణ, భైరపాక ప్రశాంత్, మహేష్, రాకేష్, విజయ్, రఘు, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం పూర్తిగా తగ్గించాలి

**-ఎన్సిసి ఆధ్వర్యంలో.. ప్లాస్టిక్ నిర్మూలన అవగాహన ర్యాలీ**




**హనుమకొండ జిల్లా స్టాపర్, ఫిబ్రవరి19(పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించాలని కోరుతూ.. హనుమకొండ ప్రధాన చౌరస్తా గుండా ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ప్రతి ఏటా లాగే ఈ సారి కూడా ప్లాస్టిక్ రహిత సమాజంలో మార్పే లక్ష్యంగా మేడారం కు కాలినడకన ర్యాలీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని ఎన్సిసి టీం నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ అస్పిరేంట్ డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను, పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత మన అందరిదీ అని, మన భవిష్యత్తు ప్రకృతి మీద ఆధార పడి ఉంది అని వరంగల్ పార్లమెంట్ అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించే విధంగా ముఖ్యమంత్రి మంత్రులు కొండా సురేఖ, సీతక్క పొంగులేటి శ్రీనివాస్, ఎమ్మెల్యే లు, కాంగ్రెస్ నాయకులు వరంగల్ జిల్లాలో చొరవ తీస్కుంటురన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ వింగ్ 10(టి), కాకతీయ యూనివర్సిటీ అధ్యాపకులు, యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు, రాష్ట్ర,జిల్లా నేతలను కలిసిన వరంగల్ ఎంపీ అస్పిరెంట్ చింతా ప్రవీణ్ కుమార్



**హనుమకొండ జిల్లా స్టాపర్, ఫిబ్రవరి19(పిసిడబ్ల్యూ న్యూస్):** త్వరలో జరగనున్న లోకసభ ఎన్నికల నేపాధ్యాన్ని పురస్కరించుకొని, ఇటీవల యూఎస్ఏ నుండి చింతా ప్రవీణ్ కుమార్ తన ప్రాంతమైన ప్రజలకు ప్రత్యక్ష సేవ చేయాలని ఆకాంక్షతో.. త్వరలో జరిగే లోకసభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంటు టికెట్ ను తన కేటాయించాలని కోరుతూ.. హైదరాబాదులో కాంగ్రెస్ ప్రభుత్వం లోని అధికారులను రాష్ట్ర జిల్లా నేతలను కలుస్తూ.. పుష్ప గుచ్చాలు అందజేస్తూ వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింత ప్రకాష్, నాయకులు రవికుమార్, జిల్లా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ బడ్జెట్ సమావేశం రేపటికి వాయిదా




**హైదరాబాద్,ఫిబ్రవరి19 (పిసిడబ్ల్యూ న్యూస్):** జీహెచ్ఎంసీ బడ్జెట్ సమావేశం రేపటికి వాయిదా పడింది. ప్రకటనలపై పూర్తి నివేదిక ఇవ్వా లని కమిషనర్కు మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆదేశించారు. విచారణ కోసం ప్రత్యేక అధికారిని నియ మించాలని ఆదేశించారు. కాగా, అంతకు ముందు జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం సోమవారం ఉదయం ప్రారంభం కాగానే జీహెచ్ఎంసీ 8వ పాలకమండలి సమావేశంలో పీవీకి భారతరత్న ఇవ్వండంపై కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు.కార్పొరేటర్లు అధికారుల పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వెళ్లి సమస్యలు ప రిష్కరించకుండానే సంతకాలు పెట్టి వెళ్లిపోతున్నారని ఆరోపించారు. సమాచారం ఇవ్వకుండానే జోనల్ సమావేశాలు పెడుతున్నారని మండిపడ్డారు.ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జీహెచ్ఎంసీ బడ్జెట్ రూ.8437 కోట్లుగా ఖరారు చేశారు. అలాగే రెవెన్యూ ఆదాయం రూ.5938 కోట్లు, రెవెన్యూ వ్యయం రూ.3458 కోట్లు, రెవెన్యూ మిగులు రూ.2,480 కోట్లు, కాపిట ల్ నిధులు రూ.1,999 కోట్లు, కాపిటల్ వ్యయం రూ. 4,479 కోట్లుగా జీహెచ్ఎంసీ తెలిపింది. అలాగే హౌసింగ్ కోసం ప్రత్యేకంగా రూ.500 కోట్లు కేటాయించినట్లు జీహెచ్ఎంసీ వెల్లడించింది.

# మేడారం వెళ్లే భక్తుల సౌకర్యార్థం కోసం బస్సులు ప్రారంభం

**- ఆత్మకూరు బస్టాండ్ నుంచి మేడారానికి ప్రత్యేక బస్సులు**

**- ప్రారంభించిన ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి**



**ఆత్మకూరు, ఫిబ్రవరి19 (పిసిడబ్ల్యూ న్యూస్):** మేడారం వెళ్లే భక్తుల సౌకర్యార్థం కోసం ఆత్మకూరు బస్టాండ్ నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆత్మకూర్ బస్టాండులో రేణిగంజ్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులను ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మేడారం వెళ్లే భక్తులు ఈ బస్సులను సద్విని చేసుకోవాలన్నారు. 35 బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేణిగంజ్ డిపో మేనేజర్ లక్ష్మీధర్మ,అసిస్టెంట్ మేనేజర్ రామారావు,సిఐ జనరల్ మల్లయ్య,సూపర్వైజర్ సి ఎస్ రెడ్డి రవీందర్ రెడ్డి,డిపో సి ఆర్ సి ఎస్ ధర్మేందర్, కండక్టర్ గుండెబోయిన రమేష్ భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధిష్టానం మాదిగలకు కనీసం ఆరు పార్లమెంటు సీట్లు ఇవ్వాలి

**- మాదిగ విద్యావంతుల వేదిక**



**వరంగల్, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాదిగలకు కనీసం 6 పార్లమెంటు సీట్లు ఇవ్వాలని రానున్న ఎంపీ ఎన్నికల్లో టికెట్ మాదిగలకే కేటాయించాలని మాదిగ విద్యావంతుల వేదిక కన్వీనర్ కాకతీయ యూనివర్సిటీ డాక్టర్ గజ్జల మల్లేష్ అన్నారు. నేడు కాకతీయ యూనివర్సిటీలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ విద్యావంతుల వేదిక కాకతీయ యూనివర్సిటీ నుండి మాదిగలకే సీట్ కేటాయించాలని గతంలో ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 12 స్థానాల్లో మాదిగలకు తక్కువ సీట్లు కేటాయించిందని ఇప్పుడు రానున్న ఎంపీ సీట్లలో సీట్లు కేటాయించాలన్నారు. ప్రతి నియోజకవర్గంలోనే గ్రామాలలో దళితులలో మాదిగల యొక్క జనాభా 80 నుంచి 90% దాకా ఉంటుందని వీరు ప్రతి నియోజకవర్గాల్లో ఏ రాజకీయ పార్టీ గెలుపుకైనా వీరి యొక్క అమూల్యమైన ఓటు అనేది చాలా క్రియాశీలక అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గజ్జల మల్లేష్ మాదిగ విద్యావంతుల వేదిక కన్వీనర్ మరియు డాక్టర్ మంద వీరస్వామి కాకతీయ యూనివర్సిటీ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు డాక్టర్ ప్రేమ్ కుమార్ కేయూజేఏసీ చైర్మన్ మరియు విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మనోహర్ బిఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ డాక్టరు వడ్డేపల్లి మధు డాక్టర్ దామెర బిక్షపతి , డాక్టరు ఒంటేరు రవీందర్ , డాక్టర్ ప్రవీణ్ డాక్టరు ఆకునూరు సుదయ డాక్టర్ ఆకునూరు సుదయ విద్యార్థులు శ్రీనాథ్ అనిల్ , సూర్య కుమార్ ,శ్రావణి శ్రావణి ,కీర్తి పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే సమ్మక్క సారక్క బంగారం ప్రసాదం

**- ఆర్టీసీ డిపో మేనేజర్ రవి చందర్**




**పరకాల, ఫిబ్రవరి19 (పిసిడబ్ల్యూ న్యూస్):** సమ్మక్క- సారలమ్మ భక్తుల ఇంటి వద్దకే బంగారం ప్రసాదమును అందజేయనున్నట్లు పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవి చందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు .ఈ మేరకు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లాజిస్టిక్స్ వారిచే గొప్ప సువర్ణ అవకాశం సమ్మక్క- సారక్క జాతరకు వెళ్లే భక్తులకు తమ ఇంటి వద్దకే సమ్మక్క-సారక్క బంగారం ప్రసాదం తెప్పించి ఇవ్వబడునని అన్నారు. భక్తులు కేవలం 299/- రూపాయలు చెల్లించి రసీదు పొందిన వారికి మేడారం జాతర ముగిసిన తర్వాత బంగారం ప్రసాదమును ఇంటి వద్దకు వచ్చి వారికి ఇవ్వబడును. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .మిగ తా వివరాలకై పరకాల ఆర్టిసి డిపో పరిధిలోని మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ప్రశాంతును సంప్రదించాలని ,మిగతా వివరాలకై 9154298764 ఫోన్ నంబర్లు సంప్రదించాలని డిపో మేనేజర్ కోరారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బెదిరింపు మెయిల్స్.. నిందితుడు అరెస్ట్




**హైదరాబాద్, ఫిబ్రవరి19 (పిసిడబ్ల్యూ న్యూస్):** శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బెదిరింపు మెయిల్స్ పంపుతున్న నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిని బెంగళూరుకు చెందిన వైభవ్ తివారీగా గుర్తించారు. విమానాల్లో హైజాకర్లు వచ్చారని గతంలో రెండు సార్లు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మెయిల్స్ పంపాడు నిందితుడు. ఆ మెయిల్స్ కారణంగా పోలీసులు తనిఖీలు చేపట్టారు. మెయిల్స్ నకిలీవి అని తేలడంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బెంగళూరులో వైభవన్‌ను అరెస్టు చేశారు. కరోనా కారణంగా ఐటీ ఉద్యోగం పోయి డిప్రెషన్‌లో ఉండి మెయిల్స్ పంపానని వైభవ్ పోలీసులకు తెలిపాడు.

## వేంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి భూమి పూజ



**హనుమకొండ జిల్లా స్టాపర్,ఫిబ్రవరి19(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ 50వ డివిజన్ విద్యుత్ నగర్ లో సోమవారం వేంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ నెక్కొండ కల్పనా కిషన్ తో కలిసి భూమి పూజ చేసి, నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన హెూమం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నెక్కొండ కిషన్, నల్ల రాంరెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, వరుణ్ రెడ్డి. సదానందం. అమర్, వంశీ రెడ్డి, రాములు వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ భవన్ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి శంకుస్థాపన



**హనుమకొండ జిల్లా స్టాపర్,ఫిబ్రవరి19(పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ్ 8వ డివిజన్ లో సోమవారం బుద్ధ భవన్ పునర్నిర్మాణాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని శంకుస్థాపన చేసారు. నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడు తూ.. గత ప్రభుత్వ ంలో జరగని అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికార ంలోకి చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ పోతుల శ్రీమాన్, స్థానిక కార్పొరేటర్ బైరి లక్ష్మి, వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ స్వామి చరణ్, తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్. సీనియర్ జర్నలిస్టులు బి ఆర్ లెనిన్, గోకారపు శ్యాం, నాయకులునాయకులు నలుబోల సతీష్, బాబా ఖాదర్ అలీ, దండ్రే రమేష్, డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, గుత్తికొండ సురేందర్, మోహన్ విజయ్, రాము, రాకేశ్, లక్ష్మినారాయణ, అనిత, మున్సిపల్ కార్పోరేషన్ ఎ.ఈ. డీ.ఈ.లు తదితరులు పాల్గొన్నారు.


## బండారు దత్తాత్రేయని కలిసిన బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మరెడ్డి



**హనుమకొండ జిల్లా స్టాపర్,ఫిబ్రవరి19(పిసిడబ్ల్యూ న్యూస్):** హర్యానా రాష్ట్రం చండీగఢ్ లోని రాజ్ భవన్ లో గవర్నర్ బండారు దత్తాత్రేయ ని, బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకృష్ణుని జ్ఞాపకం అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ దత్తాత్రేయ ని ఓరుగల్లు లో ని భద్రకాళీ అమ్మవారి దర్శనానికి ఆహ్వానించగా.., తప్పకుండా వస్తానని, తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ ప్రభారి డా.వి.మురళీధర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, దేశిని సదానందం, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ స్వామి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, తదితరులున్నారు.

## సిఐ రవి కుమార్‌ను కలిసిన 43వ డివిజన్ కార్పొరేటర్ అరుణ-విక్టర్

**హనుమకొండ జిల్లా స్టాపర్,ఫిబ్రవరి19(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ లోని 43వ డివిజన్ మామునూరు పోలీస్ స్టేషన్ లో నూతన సీఐగా రవికుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని, సోమవారం 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ-విక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, పూలమాల శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అక్కపల్లి స్పందన్ పాల్గొన్నారు.



## విలేఖరి దాడిని ఖండిస్తున్న అజయ్ కుమార్



నెల్లూరు జిల్లా,ఫిబ్రవరి19(పిసిడబ్ల్యూ న్యూస్): ఏబీఎన్ విలేఖరి దాడిని ఖండిస్తూ ఇందుకూరుపేటలో జర్నలిస్టులకు మద్దతు తెలిపిన జనసేన జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్.

## పెంబర్తి గ్రామాన్ని సందర్శించిన నూతన ఎంపీడీవో



**హసన్‌పర్తి, ఫిబ్రవరి 20 (పిసిడబ్ల్యు న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం లోని పెంబర్తి గ్రామాన్ని నూతన ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సందర్శించారు గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు గ్రామాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు. ఆనంతరం నూతన ఎంపీడీవోను గ్రామ పంచాయితీ కార్యాలయం లో ప్రజా ప్రతినిధులు అధికారులు ఘనంగా సన్మానించారు.

## ఆత్మకూరు సిఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ఆత్మకూర్, ఫిబ్రవరి19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆత్మకూరు సీఐగా ఆర్ సంతోష్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. కలిసిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ మిర్యాల కుమార్, కొమ్ముల శ్రావణ్ పాల్గొన్నారు.

## పెద్దాపూర్‌లో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**ఆత్మకూర్, ఫిబ్రవరి19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆత్మకూరు పెద్దాపురం గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆరెకుల సంఘం మండల అధ్యక్షులు గువ్వాటి సాంబయ్య, మండల ప్రధాన కార్యదర్శి హరీష్ రావు, మోరే హరినాథ్, శివాజీ, రాజేశ్వరరావు, మురళి మల్లాజీ,విలన్ పాల్గొన్నారు.

## కటాక్షపురం పెద్ద చెరువు వద్ద హెచ్చరిక బోర్డులు

**ఆత్మకూర్, ఫిబ్రవరి19 (పిసిడబ్ల్యూ న్యూస్ ):** కటాక్షపూర్ పెద్ద చెరువులో ప్రయాణికులకు, ఆత్మకూరు పోలీస్ ఆధ్వర్యంలో సమైక్య యూత్ హెచ్చరిక బోర్డ్ బ్యానర్ లు సోమవారం పాతడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆత్మకూరు ఎస్సై ప్రసాద్, గౌరవ అధ్యక్షులు ఖాసీం, యూత్ అధ్యక్షులు దినేష్, ఉపాధ్యక్షులు అజ్మత్, సలీమ్ పాషా, సలహాదారులు మహిమూద్, కరీం పాల్గొన్నారు.




## అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం పట్టివేత

### - నిందితున్ని మీడియా ముందు ప్రవేశపెట్టిన ఎస్ఐ సంతోష్ రావు



**డోర్నకల్, ఫిబ్రవరి19(పిసిడబ్ల్యూ న్యూస్):** అక్రమంగా తరలిస్తున్న 50 క్వింటాల నల్లబెల్లం రెండు క్వింటాల పట్టికను స్వాధీనం చేసుకొని ఓవ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ సంతోష్ రావు, తెలిపారు. డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆదివారం ఉదయం ఎస్ఐ సంతోష్ రావు,సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా లింగాల వైపు నుండి వస్తున్న డీసీఎం వాహనంను ఆపి తనిఖీ చేయగా అందులో వంద,బస్తాల ప్రభుత్వ నిషేధిత నల్లబెల్లం, మరియు రెండు క్వింటాల పట్టిక ఉన్నట్లు పోలీసులు గుర్తించారన్నారు. వాహనంలో ఉన్న ఓ వ్యక్తి పారిపోగా డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టామని తెలిపారు. ప్రభుత్వ నిషేధిత నల్ల బెల్లం అమ్మిన రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కానిస్టేబుల్ సైదులు,వీరన్న,రవి,శ్రావణ్, ఉన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు





**ఖమ్మం, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**ఖమ్మం నగరంలో మూడవ పట్టణం నందు సోమవారం బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కాటం నరసింహ యాదవ్ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు జ్వాల నరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల వెంకట నరసయ్య ముదిరాజ్ పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈయన 1630లో ఫిబ్రవరి 19న మహారాష్ట్ర పూణే జిల్లాలో ఉన్న శివనీర్ కోటలో జిజియాబాయి , షాహాజీ దంపతులకు జన్మించాడని . 16వ ఏటనే కత్తి పట్టి మాస్టర్ స్ట్రాటజిస్ట్ గా ఎదిగిన ఛత్రపతి శివాజీ అనేక యుద్ధాలు చేసి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించారు . మొఘలుల గుండెల్లో పేలిన శతకోటి శతఘ్నుల సింహం , హిందూ హృదయ సామ్రాట్ , సనాతన ధర్మం నుదుటి తిలకం . పౌరుషానికి , ఆత్మాభిమానానికి ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజ్ భరతమాత ముద్దుబిడ్డ . హిందూ స్వరాజ్ స్థాపకుడు , భారతదేశపు గొప్ప యోధుడు మరియు ఉత్తమ వ్యూహకర్త . యావత్ భారతం వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే వ్యక్తి ఛత్రపతి శివాజీ అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకిత పాపారావు , రుద్రగాని మాధవరావు , బోడ నాగరాజు నాయక్ , ఆర్.ఎం.పి డాక్టర్ నాగేశ్వరరావు పద్మశాలి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాదాత బొడ్డు బాబురావుకు “బెస్ట్ సోషల్ సర్వీస్” అవార్డు

### - ఉచిత విద్య శిక్షణతో 600 మంది పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో సీట్లు - సామాజిక సేవలను గుర్తించి అవార్డును అందజేసిన కమ్యూనిటి రూరల్ - డెవలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డా.రంజన్‌బాబు, డా. స్వర్ణలతాదేవి







**ఖమ్మం, ఫిబ్రవరి 19(పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి)** : ఎంతోమంది పేద విద్యార్థిని, విద్యార్థులకు తనతో పాటు ఇతరుల చేత ఉచితంగా శిక్షణ ఇస్తూ చదివించి ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న 600మంది విద్యార్థులను ప్రభుత్వ గురుకుల, నవోదయ, సైనిక్, కస్తూరిబా పాఠశాలలో చేర్పించి ప్రజా మన్ననలను పొందుతున్న బొడ్డు బాబురావుకు “బెస్ట్ సోషల్ సర్వీస్” అవార్డు రావడం అభినందనీయం. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం, పైనంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు బాబురావు చిన్నతనం నుండే సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అలవాటు. ఎంతటి పేదవారైన చదువుకుంటే వారు ఉన్నత స్థితిలో ఉంటారనేది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నుండి నేర్చుకున్నానని, పేద పిల్లలను చదివించడం ఆనవాయితిగా మారింది. అది పైనంపల్లి గ్రామం నుండి ప్రారంభమై నేలకొండపల్లి, ముదిగొండ మండలాలకు చేరింది. కమ్యూనిటి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ బాలబాట కార్యక్రమంలో ఏరియా కో-ఆర్డినేటర్‌గా/రీజనల్ కో-ఆర్డినేటర్‌గా పనిచేస్తూ రెండు మండలాల్లో 25మంది అభివృద్ధి కార్యకర్తల(డివో) ఏర్పాటుచేసి వారి ద్వారా పర్యావరణ పరిరక్షణకు చెట్లు పెరిగేందకు విత్తనాలు చల్లడం, మొక్కలు నాటి చెట్లను పెంచడంతో పాటు ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చి 600మంది విద్యార్థులను గురుకుల, నవోదయ, సైనిక్, కస్తూరిబా పాఠశాలలో చేర్పించి ప్రజల మన్నలను పొందాడు. బాబురావు సేవలను గుర్తించిన కమ్యూనిటి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ రంజన్‌బాబు, డాక్టర్ స్వర్ణలతాదేవి ‘బెస్ట్ సోషల్ సర్వీస్’ అవార్డును బొడ్డు బాబురావుకు ప్రకటించి వారి చేతులమీదుగా సోమవారం గుంటూరు సంతోష్‌నగర్‌లోని ఆర్నాల్డ్ పౌలస్ ఆడిటోరియంలో అందజేసి శాలువాతో సన్మానించి, అభినందించారు. బొడ్డు బాబురావు : తన సేవలను గుర్తించి బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు ప్రకటించిన డాక్టర్ రంజన్‌బాబు, డాక్టర్ స్వర్ణలతాదేవి లకు కృతజ్ఞతలు తెలిపాడు. ఇదే స్ఫూర్తితో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపాడు.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### - పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ



**పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ ప్రజల అర్జీలను స్వీకరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామానికి చెందిన జక్కుల సంతోష్ తాను దివ్యాంగుడినని, కంప్యూటర్ పరిజ్ఞానం ఉందని, మీసేవ కేంద్రంలో 5 సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉందని, ఏదైనా ప్రభుత్వ శాఖలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వారధీ సొసైటీకి రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామానికి చెందిన ఎండి మౌలాన కటికనపల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ 1266బి/2/1/1/2/2 లో గల 125 చదరపు గజాల భూమి నాలా కన్వర్షన్ కోసం దరఖాస్తు చేసి నెలలు గడుస్తున్నప్పటికీ ఆమోదం పొందలేదని, తన దరఖాస్తును త్వరగా పరిశీలించి పరిష్కరించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సంబంధిత అధికారులకు రాస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**ఖమ్మం, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) ఖమ్మం 1 టౌన్ :** ముస్తఫానగర్ ప్రాంతం నందు సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఖమ్మం1 టౌన్ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కిసాన్మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ , జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ , రాష్ట్ర నాయకులు శ్రీ రక్షా హాస్పిటల్ అధినేత గోంగూర వెంకటేశ్వర్లు పాల్గొని పూల మాలలు వేసి శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు . అనంతరం వారు మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ , ధైర్యానికి , దేశభక్తికి , దైవభక్తికి , ధీరత్వానికి మారుపేరు ఛత్రపతి శివాజీ మహారాజ్ , ఆయన అత్యుత్తమ నాయకత్వం , సాంఘిక సంక్షేమంపై , నిబద్ధత తరతరాలుగా ప్రజలను స్ఫూర్తినిస్తూనే ఉంది సత్యం , న్యాయం , విలువల కోసం పోరాటం చేసిన మహానుభావుడని , ఆయన ఆశయ సాధన కోసమే కృషి చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్ , మంద సరస్వతి , దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతమల్ల వీరస్వామి , జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ ,1 టౌన్ ప్రధాన కార్యదర్శి డి కొండ శ్యామ్ , దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల రీగన్ ప్రతాప్ , ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం లీగల్ కన్వీనర్ తుమ్మ శివ ,1 టౌన్ ఉపాధ్యక్షులు పాలెపు రాము , జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ , ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య , త్రీ టౌన్ ఉపాధ్యక్షులు దార్ల శంకర్ గౌడ్ , పెద్దోజు ఉదయ్ తదితరులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విప్‌ను ఫోన్లో పరమార్శించిన సీఎం రేవంత్ రెడ్డి, ఎం.పి వెంకటేష్ నేత



**వెల్గటూర్, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామం వద్ద సోమవారం తెల్లవారు జామున వరంగల్ రాయపట్నం రాష్ట్ర రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో అదుపు తప్పి కారు బోల్తా పడిన ఘటనలో విప్ప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ గాయపడిన మొదట కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ నుండి ఫోన్లో పరామర్శించారు. వచ్చిన తర్వాత స్వయంగా కలుస్తానని లక్ష్మణ్ కుమార్ తో మాట్లాడారు. హైదరాబాదులోని సోమాజిగూడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎం.పీ వెంకటేష్ నేత పలువురు ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి యశోద ఆసుపత్రికి వెళ్లి పరామర్శిం చారు. విప్ప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను పరామర్శించిన వారిలో మాజీ ఎం.పి.పి పొనుగోటి శ్రీనివాసరావు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నక్క లక్ష్మణ్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ గజ్జెల స్వామి, మాజీ సహకార సంఘం అధ్యక్షులు మద్దుల గోపాల్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, రాందేని కోటయ్య, బొప్పు తిరుపతి, మాచర్ల రాజేందర్, గోపతి నరేష్ తదితరులున్నారు.

## జనసేన పార్టీలోకి భారీ చేరికలు

**నెల్లూరు జిల్లా, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందుకూరుపేట మండలం లోని నాగరాజుతోపు గ్రామంలోని కోవూరు నియోజకవర్గం కేర్ టేకర్ గుడి హరి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో సోమవారం భారీ చేరికలు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్, ఆస్ట్రేలియా జనసేన కన్వీనర్ కలికొండ శశిధర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల జన సైనికులు పెద్దయ త్తున జనసేన నేతలకు స్వాగతం పలికారు. అదేవిధంగా పార్టీలో చేరిన వారికి జనసేన నాయకులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అజయ్ కుమార్ మాట్లాడుతూ హరి కుమార్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర పల్లెనిద్ర కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలతో పాటు మండల ప్రజల జనసేన పార్టీలో చేరేందుకు మక్కువ చూపుతున్నరన్నారు. ప్రజా ప్రభుత్వం రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత యువకులు వై రవికుమార్, కే కృష్ణారెడ్డి, మార్కెట్ సురేష్, జనసేన నేతలు భార్గవ్, సాయి, హరి గౌడ్, సీనియర్ నాయకులు గుండాల మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఖమ్మంలో కొత్త స్కీముల పేరుతో మోసం చేస్తున్న వ్యక్తులు



**ఖమ్మం, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**మోసం చేయడానికి పేదవారా, ధనికుల, మూగవారా, గుడ్డి వారా, అనే తేడా లేకుండా ఖమ్మంలో వింత ఘటన, వివరాల్లోకి వెళితే ఖమ్మంలో వికలాంగుడి ఆవేదనతో తనను .., కొచెర్ల విజయ్కుమార్, కొచెర్ల కోటమ్మ ఇ.నెం.8-2-85, బి.కె బజార్, ఖమ్మం నందిగోడు శ్రీకాంత్, నందిగోడు సురేష్ అనే వీరు ఒక కొత్త స్కీం వచ్చిందని దాని పేరు బిసి ఇన్వెస్ట్మెంట్ ప్లాన్స్ ఫర్ ప్రోస్పరేటి అని నమ్మ పలికించారు. ఈ స్కీంలో డబ్బులు పెడితే వారంలో రెట్టింపు డబ్బులు వస్తాయని ఆశ చూపించారని. శ్రీకాంత్, విజయ్ కుమార్ కూడా మూగ, చెవిటి వారు..., వారిని నమ్మి డబ్బులు అప్పుచేసి కొంత డబ్బులు వారి కట్టి తను ఈ యొక్క స్కీమ్లో చేరాను అని అన్నారు. ఒక నెల రోజుల తర్వాత డబ్బులు గురించి మాట్లాడితే డబ్బులు రాలేదు. త్వరలో ఇస్తాము కంగారు పడద్దు అని చెప్పినారు., గత మూడు సంవత్సరాలుగా ఎన్నిసార్లు అడిగినా డబ్బులు ఇవ్వలేక, తనపై దౌర్జన్యానికి దిగుతున్నారు అని. డబ్బులు ఇవ్వము నువ్వు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని బెదిరిస్తున్నారు అని. తనలాగే చాలా మంది దగ్గర డబ్బులు తీసుకొని వాళ్ళు ఆస్తులు కొంటు లగ్జరీ లైఫు అనుభవిస్తున్నారు అని. దానికి తన వద్ద రుజువులు కూడా ఉన్నాయి అంటూ. శ్రీకాంత్, విజయ్ కుమారులకు ఎన్ని సార్లు ఫోన్ చేసినా సరైన సమాధానం ఇవ్వడం లేదు అని వాపోయారు. మేము వికలాంగులము కాబట్టి వికలాంగుల చట్టం ప్రకారం మోసగించిన నలుగురిపై తగు చర్యలు తీసుకోవాలని వారిపై చీటింగ్ కేసు నమోదు చేసి వికలాంగుడినైన తనకు న్యాయం చేయాలని విలేకరుల సమావేశంలో ఖమ్మం సీపీకి తెలియజేశారు.

## పశువుల సంత మైదానంలో మేడారం ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన పరకాల ఏసిపి కిషోర్ కుమార్







**పరకాల, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):**21 నుండి 24 వరకు జరిగే తెలంగాణ కుంభమేళ గిరిజన సమ్మక్క సారలమ్మ జాతర కు సోమవారం పట్టణంలోని స్థానిక పశువుల సొంత మైదానంలో పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవి చందర్ ఆధ్వర్యంలో మేడారం జాతర కొరకు బస్సులను ఏర్పాటు చేయగా ఏసిపి కిషోర్ కుమార్ పాల్గొని మేడారం జాతర బస్సులను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఏసిపి కిషోర్ కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ మాట్లాడుతూ పరకాల ఆర్టీసీ డిపో పరిధిలో పరకాల, చిట్యాల, ములుగు ఘనపూర్ పరిధిలో జాతర బస్టాండ్ ప్రాంగణాలను ఏర్పాటు చేసి 250 పైగా బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత మేడారం జాతరకు 32వేల ప్రయాణికులను తరలించడం జరిగిందని, ఈ జాతరకు సుమారు 70 వేలకు పైన ప్రయాణికులను తరలిస్తామని అన్నారు. మేడారం జాతరకు కు వెళ్లే మహిళా ప్రయాణికులకు మహాలక్ష్మి ద్వారా ఉచిత ప్రయాణం కల్పించబడునని ,పెద్దలకు 250/- చిన్న పిల్లలకు 140/- గా టికెట్ ధరలను కేటాయించినట్లు తెలిపారు. జాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తుగా పోలీస్ బందోబస్తు, ఆర్టీసీ సిబ్బందితో అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ పనులు చేపట్టడం జరుగుతుందని ,మంచినీటి వసతిని స్థానిక లైన్స్ క్లబ్ పరకాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారని, ఆరోగ్య సేవలో ఉండేలా వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బస్టాండ్ జాతర ప్రాంగణంలో దొంగలు సంచరించే అవకాశాలు మెండుగా ఉంటాయని అందుకు జాతరకు వెళ్లే భక్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల సౌకర్యాలు కల్పించేలా ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక చర్యలను చేపట్టిందని అన్నారు.

## పాదయాత్ర - పల్లె నిద్ర వెలుగు తీసే ఉద్దేశంతో హరికుమార్ రెడ్డి



**నెల్లూరు జిల్లా,ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** కోవూరు నియోజకవర్గ కేర్ టేకర్ గుడి హరి కుమార్ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్ర పల్లె నిద్ర విజయవంతంగా ఐదు రోజులు పూర్తి చేసుకుంది. అనంతరం పాదయాత్ర ద్వారా ముఖ్య ఉద్దేశం పవన్ కళ్యాణ్ అభిమానులు గానీ కార్యకర్తలు కూడా అలాగే మిగిలిపోవున్నారు. పార్టీలకి ముందుకు రాలేక అలాగే మిగిలిపోవున్నారు. మనవల్ని నడిపించేందుకు ఎవరున్నారు నాయకుడు అలాగే ఇళ్ళకి పరిమితం అయిపోవున్నారు. వీళ్ళందర్నీ వెలుగు తీసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చాలా విజయవంతంగా జరిగింది. అందులో భాగంగా ఈ నాగరాజ్ తోపు గ్రామంలో వందలాదిమంది అభిమానులు పాదయాత్ర సమయంలో కలవడం అన్న మీ లాంటోళ్లు ముందుండి నడిపిస్తాను అంటే మాలాంటి వాళ్ళు సిద్ధంగా ఉన్నామన్నారు. ఏ న్ను దండగ నిలిచి మీరు నడవండి మీతో కలిసి నడవడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. పవన్ కళ్యాణ్ ఆశ సాధన కోసం నిలబడతాము ఎన్ని అవంతరాలు ఎదురైనా సరే ఎన్ను చూపకుండా వెంట నడుస్తూ పవన్ కళ్యాణ్ ఆశలను ప్రజల్లోకి తీసుకెళ్తాం. ఆరోజు మాటిచ్చారు దాని ప్రకారమే ఈరోజు నాగరాజుతోపులో గ్రామంలో 100 కుటుంబాలు ఉంటే సుమారు 90 శాతం మంది వైసీపీ నుంచి జనసేనలోకి చేరడం జరిగింది. కళ్యాణ్ బాబు రాజకీయ వారసత్వంతో రాలేదు మనం ఉన్నాం అనే ధైర్యంతో రావడం జరిగింది. అభిమానులు కార్యకర్తలుగా మారాల్సిన తరుణం ఏర్పడింది. మనమందరం నడుము కట్టి 2024 ఎన్నికలలో ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపించే దిశగా మనం అందరం కూడా అడుగులు వేయాలని కోరుకుంటున్నాను.

# ఎయిడ్స్ రోగులను ఆదరించాలి




**ఖమ్మం, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**ఎయిడ్స్తో జీవిస్తున్న వారి పట్ల వివక్ష చూపకుండా ఆదరించాలని లింక్ వర్కర్ స్కీం డిఆర్పి శివ కోరారు .సోమవారం వై ఆర్ జి కేర్ , లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో (అప్పా) నెట్ వర్క్ ఆఫీసుల్లో ఏర్పాటు చేసిన సదస్సు లో ఆయన మాట్లాడారు.వై ఆర్ జి కేర్, లింక్ వర్కర్ స్కీం సంయుక్తంగా జిల్లాలో ఎయిడ్స్ నిర్మూలనకు పనిచేస్తుందని, దానితో బాగంగా హెచ్ఐవి తో జీవిస్తున్న వారు ప్రతి నెల ఏ ఆర్ టి మందులు వాడి వారి జీవితకాలంనూ పొడిగించుకోవచ్చని ఆయన అన్నారు. ఒకరి నుండి నుండి మరోకరి కి ఈ వ్యాధి సోకకుండా ఉండాలని, వారి పట్ల ఆదరణ చూపుతూ వారికి ఉపాది అవకాశాలు కల్పించేలా స్వంచ్చంద సంస్థలు, ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు.అప్పా నెట్ మార్క్ ప్రెసిడెంట్ శంకర్ మాట్లాడుతూ ఎయిడ్స్ సొకిన వారి పట్ల సమాజంలో చాలా చిన్న చూపు ,వివక్ష చూపిస్తున్నారని,అందు వలన, ప్రమత్వం అందించే సేవలను సక్రమంగా వినియోగించుకోలేక పోతునారని , కనుక సమాజం లో అందరూ సమానం అని ప్రభుత్వం హెచ్ ఐ వి-2017 చట్టం ప్రకారం ఏవర్తిన ట్రీట్ మెంట్ విషయం లో గానీ మరే ఏరకంగాను వివక్ష చూపరాదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వీరాకుమార్, లింకు వర్కర్లు ఆవుల నాగరాణి ,ఉపేందర్, మహేష్, వీరభద్రం, అప్పా నెట్ వర్క్ సిబ్బంది జ్యోతి, కుమారి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ లో పేదల సొమ్ము లక్షలలో మాయం?

**- ఆందోళన చేస్తున్న పింఛన్ బాధితులు - పెన్షన్ దారులను అసభ్య పదజాలాలతో దూషిస్తున్న మహిళ - ఇది ఏదో కథ కాదు జరుగుతున్న నిజాలు పట్టించుకోని అధికారులు- ఆందోళనలో పెన్షన్ దారులు**

**తొర్రూర్, ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా ,తొర్రూరు మండలంలోని గుర్తురు గ్రామపంచాయతీలో గల సబ్ పోస్ట్ మాస్టర్ భార్య ఆగడాలను ఎవరు చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారు. నాదే పోస్ట్ ఆఫీస్ నన్ను ఎవరు ఏమి చేయలేరని గ్రామంలోని మహిళలను అసభ్య పదజాలాలతో దూషిస్తూ మానసికంగా పెన్షన్ తీసుకునే వృద్ధులను హింస పెడుతున్నారు. రికార్డు తే డొక్కానిండని కూలీలు. నిరుపేదలు కూలీనాలు చేసుకుని నెలకు 100 ,200 పోస్ట్ ఆఫీస్ ఖాతాలో దాచుకుంటే సమయం అయిపోయిన వారికి డబ్బులు చెల్లించకుండా వారితో సంతకాలు తీసుకుంటూ డబ్బుల కొరకు సంవత్సరాల తరబడి పోస్ట్ ఆఫీస్ చుట్టూ తిప్పించుకుంటున్నారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెన్షన్ ఇచ్చే సమయంలో పెన్షన్ దారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రోజుల తరబడి ఉదయం నుండి రాత్రి వరకు నీరు లేక తిండి లేక అవస్థలు ఎదుర్కొంటున్న పెన్షన్ దారులకు సమాచారం ఇవ్వకపోవడం వచ్చిన పెన్షన్ దారులకు పదిమందికి ఇచ్చి సిగ్నల్ లేదని సాకుతో వెళ్ళిపోతున్నారని బాధితులు వారు పడుతున్న అవస్థలు భరించలేక పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్టుకి వారి గోడలు విల్లవించారు. పెన్షన్ దారులకు డబ్బులు చెల్లించకుండా లక్షలలో దోచుకున్నారని అట్టి డబ్బులను అధికారులు బాధితులందరికీ ఇప్పించాలని కోరుతున్నారు.

### బాధితురాలు ఎల్తూరి శాంతమ్మ



పోస్ట్ ఆఫీస్లో నేను నెలకు 200 చొప్పున మూడు సంవత్సరాలు దాచుకున్న సొమ్మును నాతో సంతకం చేయించుకొని 5000 చెల్లించి మిగతా డబ్బులకు మూడు సంవత్సరాల నుండి పోస్ట్ ఆఫీస్ చుట్టూ తిప్పించుకుంటున్నారు.

### బాధితుడు సింగారం వెంకటయ్య



పెన్షన్ సమయంలో 2016 రూపాయలు ప్రభుత్వం ఇస్తుండగా కొందరికి మాత్రమే 16 రూపాయలు ఇస్తూ మిగతా ఎవరికి చెల్లించకుండా బుక్కులో ఇచ్చినట్లుగా రాస్తున్నారు. గ్రామంలో మొత్తం 500 మంది పెన్షన్ దారులు ఉండగా మీది 16 రూపాయలే నెలకు 8000 అవుతుందని అట్టి డబ్బులను పెన్షన్ దారులకు ఇప్పించాలని కోరుతున్నాం. ఈ విషయాన్ని గతంలో అధికారులకు విన్నవించిన ఎవరు పట్టించుకోలేదని ఇప్పటికైనా మా పెన్షన్ దారుల గోడును మా అవస్థలు గమనించి మరొకరిని పెన్షన్ సమయంలో నియమించాలని కోరుతున్నాం.

## పరకాల అభివృద్ధి కొరకే కాంగ్రెస్ పార్టీలో చేరా..

**- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**



**పరకాల, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల అభివృద్ధి కొరకే భారతీయ జనతా పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరానని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ పదవుల కోసం, దోచుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరలేదని కేవలం గత పాలకుల దోపిడీ వలన పరకాల అభివృద్ధి కుంటుపడిందని కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పరకాల అభివృద్ధి జరుగుతుందనే ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీలో చేరానని, కాంగ్రెస్ పార్టీతోనే పేదల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గంలోని ప్రతి పేదవాళ్లు అభివృద్ధి చెందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటారని అందుకు నిదర్శనం నర్సంపేట నియోజకవర్గం అని చెప్పవచ్చు. ఎమ్మెల్యేగా 15 సంవత్సరాల అనుభవం ఉన్న ఆదర్శవాది రేవూరి ప్రకాష్ రెడ్డి నేడు నర్సంపేట అన్ని రంగాలు అభివృద్ధి చెందిందంటే ఆయన కృషి అని చెప్పవచ్చు అన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం, విజయం కోసం కృషి చేయడమే ఏకైక లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజారి సాంబయ్య, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ ,రామ్మూర్తి, రూప చందర్, రాజిరెడ్డి, చంద్రమౌళి, నాగరాజు, పల్లబోయిన శ్రీనివాస్ ,ఒంటేరు శ్రావణ్, దుబాసి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పథంలో వ్యవసాయం

**- రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం**
**- సహజ సాగు, సిరి ధాన్యాలపై దృష్టి కేంద్రీకరింపు**
**- లక్నో కార్యక్రమంలో ప్రధాని మోడీ ప్రకటన**



**లక్నో,ఫిబ్రవరి 19(పిసిడబ్ల్యూ న్యూస్):** వ్యవసాయాన్ని కొత్త పథంలో తీసుకువెళ్లడంలో రైతులకు తన ప్రభుత్వం సాయం చేస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం వెల్లడించారు. సహజ సాగు, సిరి ధాన్యాల ఉత్పత్తిపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందని మోడీ తెలియజేశారు. ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలో ఒక కార్యక్రమంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా డైనింగ్ టేబుళ్లపై భారతీయ ఆహార ఉత్పత్తులు ఉండాలన్న ఉమ్మడి లక్ష సాధనకు కృషి చేయడం ముఖ్యమని ఉద్ఘాటించారు. పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పి)కి చట్టబద్ధమైన గ్యారంటీ వంట వివిధ డిమాండ్లపై ఒక వర్గం రైతులు నిరసనోద్యమం సాగిస్తున్న తరుణంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. 'మన దేశ వ్యవసాయాన్ని కొత్త పంథాలో తీసుకువెళ్లేలా రైతులకు మేము సాయం చేస్తున్నాం. వారిని అందులో ప్రోత్సహిస్తున్నాం' అని ప్రధాని తెలిపారు. సహజ సాగు పద్ధతులపైన, సిరి ధాన్యాల ఉత్పత్తిపైన దృష్టి కేంద్రీకరించాలని ఆయన పిలుపు ఇచ్చారు. 'సిరి ధాన్యాలు వంటి సూపర్ ఆహారధాన్యాలపై పెట్టుబడికి ఇది సరైన సమయం' అని ప్రధాని అన్నారు. ఉత్తర ప్రదేశ్లోని గంగా నది తీరం పొడుగునా భారీ ఎత్తున సహజ సాగు పద్ధతులు అనుసరిస్తుండడాన్ని ప్రధాని మోడీ ప్రస్తావించారు. అది రైతులకు ప్రయోజనకరమే కాకుండ పవిత్ర నదుల పరిశుద్ధత పరిరక్షణకు దోహదం చేస్తున్నదని ఆయన అన్నారు.తమ తమ యత్నాలలో 'ప్రభావ రహితం, లోప రహితం' మంత్రానికి ప్రాధాన్యం ఇవ్వవలసిందిగా ఫుడ్ ప్రాసెసింగ్ పారిశ్రామికవేత్తలకు ప్రధాని విజ్ఞప్తి చేశారు. సిద్ధార్థ్ నగర్ కాలానమక్ బియ్యం, చందౌలి నల్ల బియ్యం వంటి ఉత్పత్తుల విజయ గాథలను ప్రధాని మోడ ప్రధానంగా ప్రస్తావించారు. ఆ ఉత్పత్తులను ప్రస్తుతం గణనీయమైన పరిమాణంలో ఎగుమతి చేస్తున్నారు. భారతీయ ఆహార ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు సంఘటిత కృషి అవసరమని మోడీ సూచించారు. రైతులతో భాగస్వామ్యం నెలకొల్పుకోవలసిందిగా పారిశ్రామికవేత్తలను ప్రధాని ప్రోత్సహిస్తూ, వ్యవసాయ ఉత్పాదక సంస్థలు, సహకార సంస్థల ద్వారా చిన్న రైతులను సాధికారులను చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి గురించి వివరించారు. 'రైతులకు, వ్యవసాయానికి ప్రయోజనమే కాకుండా మీ వ్యాపారానికీ మేలు' అని మోడీ పెట్టుబడిదారులతో అన్నారు.మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్కు భారత రత్న అవార్డు ప్రకటన గురించి మోడీ ప్రస్తావించారు. 'కొన్ని రోజుల క్రితం మా ప్రభుత్వం రైతుల శ్రేయోభిలాషి చౌదరి చరణ్ సింగ్కు భారత రత్న ప్రకటించే అవకాశం పొందింది' అని ప్రధాని తెలిపారు. ఉత్తర ప్రదేశ్ భూమి పుత్రుడు చరణ్ సింగ్కు అవార్డు దేశంలోని కోట్లాది మంది కూలీలు, రైతులను గౌరవించమే అవుతుంది' అని మోడీ అన్నారు. యుపి గ్లోబల్ ఇన్వెస్టర్స్ శిఖరాగ్ర సదస్సు సమయంలో అందిన పెట్టుబడి ప్రతిపాదనలకు సంబంధించి సోమవారం లక్నోలో నాలుగవ శంకుస్థాపనలో ఉత్తర ప్రదేశ్ వ్యాప్తంగా రూ. 10 లక్షల కోట్లకు మించి విలువ చేసే 14 వేల ప్రాజెక్టులకు మోడీ నాంది పలికారు. తయారీ, పునరుత్పాదక ఇంధన శక్తి, ఫుడ్ ప్రాసెసింగ్, గృహవసతి, స్థిరాస్తి, ఆతిథ్య, వినోద, విద్య వంటి రంగాలకు సంబంధించినవి ఆ ప్రాజెక్టులు. యుపి గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ ప్రభృతులు హాజరయ్యారు.

## మహిళల భద్రతకు పటిష్ట చర్యలు

**117 మందికి జరిమానా, జైలు**



**జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** నుమాయిష్లో మహిళల భద్రతకు హైదరాబాద్ షీ టీమ్స్ విభాగం ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు తీసుకున్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో 49 రోజుల పాటు జరిగిన ఈ ప్రదర్శనను 24 లక్షల మంది సందర్శించగా అందులో మహిళలే ఎక్కువగా ఉన్నారు. ఆదివారంతో ముగిసిన ఈ ప్రదర్శనలో షీ టీమ్స్ వివిధ కేసుల్లో 117 మందిని అదుపులోకి తీసుకుని పరివర్తన దిశగా చర్యలు తీసుకున్నారు. ఇందులో 41 మందికి 2 రోజుల జైలు శిక్ష.. రూ.250/- జరిమానా, 10 మందికి 3 రోజుల జైలు శిక్ష.. రూ.250 జరిమానా, నలుగురికి 4 రోజుల జైలు శిక్ష.. రూ.250 జరిమానా, ఒక నేరస్తుడికి రూ.250 జరిమానా విధించినట్లు ఉమెన్ సేఫ్టీ డీసీపీ కవిత తెలిపారు.